కేంద్ర మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న శ్రావణ్

శ్రావణ్‌కు జాతీయ స్థాయి అవార్డు

వెంకటాపూర్, మార్చి 1: మండలంలోని పాలంపేటకు చెందిన తడండ్ల శ్రావణ్ ఫొటోగ్రఫీలో జాతీయ స్థాయి అవార్డును ఢిల్లీలో కేంద్ర విదేశీ వ్యవహారాలు, సాం స్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షీ లేఖి చేతులమీదుగా అందుకున్నాడు. మన పండుగలు, సంస్కృతిని ప్రతిబింబించే ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో దేశ వ్యాప్తంగా నిర్వహించిన పోటీలో రెండో స్థానం సాధించాడు. భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో లలిత కళా అకాడమీ నిర్వహించిన మేళా మూమెంట్స్ ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌లో గ్రాండ్ ఫినాలే నేషనల్ అవార్డును మంత్రి నుంచి మేళా వైబ్స్ విభాగంలో అందుకున్నాడు. శ్రావణ్‌ను ఫొటోగ్రాఫర్లు, గ్రామస్తులు అభినందించారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు ■ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రేగొండ, మార్చి 1: నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రేగొండ, గోరికొత్తపల్లి మండలాలకు చెందిన 151 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్లు విద్యుత్ ఫ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులం దరికీ అందించాలన్నారు. తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీపీ పున్నం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఇప్పకాయల నర్సయ్య, పున్నం రవి, గుంటోజు కిష్టయ్య, మ్యాకల భిక్షపతి, సూర సుధాకర్, పట్టే శంకర్, బోయిని వినోద్‌కుమార్, వెంకన్న, మైస భిక్షపతి, ఐలి శ్రీధర్, గండి తిరుపతి గౌడ్ ఉన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

రేగొండ, మార్చి 1: మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారి జన్మదినమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ మాదాటి అనిత, ధర్మకర్తలు మాదాటి కర్ణాకర్‌రెడ్డి, గైని కుమారస్వామి, ఈవో బిళ్ల శ్రీనివాస్, సిబ్బంది రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

గణపురం, మార్చి 1: మండల కేంద్రానికి చెందిన బొచ్చు రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. భూపాలపల్లి టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ మారపల్లి ప్రభాకర్ శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, నాయకులు ఆరుముళ్ల ఎల్లస్వామి, ఎండీ రబ్బాని పాల్గొన్నారు.

కేటీఆర్ బృందానికి ఘన స్వాగతం

• తరలివచ్చిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు • అభివాదం చేస్తూ కదిలిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

గణపురంలో అభివాదం చేస్తున్న కేటీఆర్

కాటారం : కేటీఆర్ బృందానికి స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేగొండ/గణపురం/కాటారం/మహదేవపూర్, మార్చి 1: 'చలో మేడిగడ్డ' బృందానికి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని తలపెట్టగా కేటీఆర్‌తో పాటు పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సీనియర్ నాయకులతో కూడిన బృందం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ సందర్శనకు వచ్చింది. రేగొండ మండల కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారిపై రేగొండ, గోరికొత్తపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. కేటీఆర్ అభివాదం చేస్తూ వెళ్లారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, నాయకులు కోల్గురి రాజేశ్వర్‌రావు, సామాల పాపిరెడ్డి, పేరాల ప్రశాంత్, సూర నర్సింగరావు ఉన్నారు.

గాంధీనగర్ జంక్షన్‌లో..

గణపురం మండలం గాంధీనగర్ జంక్షన్‌కు మధ్యాహ్నం 2.30గంటలకు చేరుకోగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ పోలు సానీ లక్ష్మీ నరసింహారావు, మాజీ సర్పంచ్‌లు నారగానీ దేవేందర్‌గౌడ్, నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీలు మందల అశోక్‌రెడ్డి, చెన్నూరి రమాదేవి మధుకర్, మారగాని సరస్వతీ మధుకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మేకల రజిత, సంతోష్, తిరుపతి, శ్రీనివాస్‌రావు, మల్లారెడ్డి, రవి, శంకరయ్య, రవీందర్‌రెడ్డి, వెంకట్, మల్లి కార్జున్, బోయిని సాంబయ్య, రవి, చాడ కృష్ణస్వామి, సామా, ఓదాకర్, శంకర్, కుమార్, చింటు, హఫీజ్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులు, మండల ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు కదిలారు.

కాటారంలో..

కాటారం మండల కేంద్రం గారెపల్లి చౌరస్తాలో పెద్దపల్లి, భూపాలపల్లి జడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జై కేటీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ యువ నాయకుడు జక్కు రాకేశ్, పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, నాయకులు కర్రు నాగయ్య, నరివెద్ది శ్రీనివాస్, మల్లేశ్, రమేశ్, లక్ష్మీచౌదరి పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ అభయమిచ్చారు.

మేడిగడ్డ వద్ద..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డకు చేరుకున్న కేటీఆర్ బృందానికి బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఘన స్వాగతం పలికారు. స్వయంగా బరాజ్ వద్దకు తీసుకెళ్లారు. బరాజ్‌ను కుంగిన పియర్లను కేటీఆర్ బృందం పరిశీలించారు.

ఇవేం తహసీల్దార్ల బదిలీలు?

గత ఏడాది మే నుంచి మారిన ఆరుగురు • కుంటుపడుతున్న పాలన

ఏటూరునాగారం, మార్చి 1 : ఏటూరునాగారం తహసీల్దార్లకు బదిలీలు ఎప్పుడు అవుతాయో తెలియని పరిస్థి ఉంది. ఇలా వస్తున్నారు.. అలా వెళ్తున్నారు. పట్టుమని నాలుగు నెలలు కూడా పరిపాలన చక్కగా కొనసాగడం లేదు. దీంతో అస్తవ్యస్తంగా తయారైంది. గత ఏడాది మే నెల నుంచి ఇప్పటివరకు సుమారు ఆరుగురు తహసీల్దార్లు మారారు. గత ఏడాది మే కంటే ముందు ఇక్కడ పనిచేస్తున్న సంజీవ బదిలీ కావడంతో వాజేడు నుంచి లక్ష్మణ్‌ను ఏటూరునాగారం బదిలీ చేశారు. జూన్‌లో లక్ష్మణ్ బదిలీ కాగా కన్నాయిగూడెం మండలం నుంచి వీరస్వామిని ఏటూరునాగారం బదిలీ చేశారు. ఆగస్టులో వీర స్వామిని మంగపేటకు బదిలీ చేయగా కలెక్టరేట్ నుంచి సంధ్యారాణిని ఏటూరునాగారంలో నియమించారు. అక్టోబర్‌లో ఆమె బదిలీ కాగా వెంకటాపురం తహసీల్దార్ సృజన్ కుమార్‌ను ఏటూరునాగారానికి పంపారు. ఆయన్ను జనవరిలో గోవిందరావుపేట తహసీల్దార్‌గా బదిలీ చేసి, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఖాజామొయినుద్దీన్‌ను ఇక్కడికి పంపారు. ఆయన బాధ్యతలు తీసుకున్న నెల రోజులకు అంటే ఫిబ్రవరిలో భూపాలపల్లి జిల్లాకు కేటాయిస్తూ బదిలీ చేశారు. ఏటూరునాగారంలో రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించకుండా కన్నాయిగూడెం తహసీల్దార్ సలీంకు రెండు రోజుల క్రితం ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ఏటూరునాగారం తహసీల్దార్‌గా మరెవరిని నియమిస్తారో వేచి చూడాల్సిందే. వచ్చిన సదరు అధికారి ఎన్ని నెలలు ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది.

ఈనెల 6న జాబ్ మేళా

కృష్ణకాలనీ, మార్చి 1: ఈనెల 6న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల (పాత ప్రగతి భవన్)లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, కల్పన శాఖ అధికారి అరూరి శ్యామల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ ప్రైవేట్ సంస్థలో పనిచేయడానికి 170 ఉద్యోగాలకు ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫార్మా డీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, పీసీఐ ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 97010 78288, 77024 57968 నంబర్లకు సంప్రదించాలని వివరించారు.

రైతులు ఈ-కేవైసీ చేసుకోవాలి

ములుగు రూరల్, మార్చి 1: పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కోసం రైతులు ఈ-కేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మునుకుంట్ల సంతోష్ తెలిపారు. శుక్రవారం బండారుపల్లిలో రైతులు వివరాలను ఈ కేవైసీ చేశారు. మండలంలో 210 మంది ఈ కేవైసీ చేసుకోలేదని తెలిపారు. ఈ పథకం కింద ఏటా రూ.6వేలు పొందాలని సూచించారు.

రెండు ఉద్యోగాలు సాధించిన రేపాక యువకుడు

రాజమౌళి

రేగొండ, మార్చి 1 : మండలంలోని రేపాకకు చెందిన కొంగొండ రాజమౌళి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఐలు కొమురు, లక్ష్మీ దంపతుల ప్రథమ పుత్రుడు ఇటీవల విడుదలైన గురుకుల జేఎల్‌లో రాష్ట్ర స్థాయి, పీజీటీ ఫలితాల్లో ఇంగ్లిష్ విభాగంలో రాష్ట్ర స్థాయి 22వ ర్యాంకు సాధించి అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కలేజీలో అధ్యాపకుడిగా పనిచేస్తూ ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీవోను సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

ములుగు ఆర్టీవోగా సిరాజ్‌రెహ్మాన్

ములుగు రూరల్, మార్చి 1: ములుగు ఆర్టీవోగా సిరాజ్ రెహ్మాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆరు నెలల పాటు ఆర్టీవోగా పనిచేసిన శ్రీనివాస్ పెద్దపెల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పార్ట మెంట్ ఎన్నికల బదిలీల్లో ములుగుకు సిరాజ్ రెహ్మాన్ వచ్చారు. శుక్రవారం ములుగులోని కార్యాలయంలో సమ్మక్క-సారక్క కారు యూనియన్ అసోసియేషన్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌ను సైతం యూనియన్ నాయకులు సత్కరించి వీడ్కోలు తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు మేకల సంజీవ, ఉపాధ్యక్షులు మాట్ల బద్రి, భాస్కర్, సభ్యులు కోమల్‌రెడ్డి, రాంసింగ్, తరుణ్, రాజేందర్, రఘు, రాజేశ్, అప్రోజ్, క్రాంతి, రేవంత్, కిషోర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

గోవిందరావుపేట, మార్చి 1: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని బొల్లపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవిందరావుపేటకు చెందిన కొంతెం సాంబయ్య బొల్లపల్లి నుంచి స్వగ్రామానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. 108లో ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ఢీకొట్టిన మోటర్ సైకిల్‌పై గుడుంబా ప్యాకెట్లు తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. పస్రా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మంగపేట, మార్చి 1: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ప్రేమలత, సీడీపీవో హేమలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వంటగది నుంచి అంతరిక్షం దాకా, కేంద్ర, రాష్ట్ర రాజకీయాలు, పోలీస్, ఆర్మీ, టీచర్, పైలట్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు నేడు ముందుంజలో ఉన్నారని వివరించారు. మహిళలకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లు 181, 14567, 1098 గురించి తెలియజేశారు. సూపర్‌వైజర్లు చంద్రకళ, గంగమ్మ, స్రవంతి, సఖి సాధన తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ఏటూరునాగారం, మార్చి 1: రోడ్డు ప్రమాదంలో పాలకుర్తి వెంకటేశ్వర్లు గురువారం మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు, నాయకులు ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, కూనూరు మహేశ్, సిద్దబోయిన రాంబాబు పరామర్శించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బాస సమ్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా లక్ష్మీ నర్సింహారావు పరామర్శించారు.

పోస్టల్ శాఖ ద్వారా 'పీఎం సూర్యఘర్' ఎంపిక

సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

గణపురం, మార్చి 1: ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని తపాలా శాఖ భూపాలపల్లి సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ పీ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీంతో దేశ వ్యాప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా సౌర విద్యుత్‌ను అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు తమ విద్యుత్ బిల్లు, సెల్ నంబర్, ఇతర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గణపురం, మార్చి 1: మండల కేంద్రానికి చెందిన ఎడ్ల సుదర్శన్‌రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం గణపురం స్నేహ ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. స్నేహ ట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు సమ్మయ్య, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్, వెంకటరమణారెడ్డి, ప్రశాంత్, చందర్, సుధాకర్, మధు, తిరుపతి, పరమేశ్, స్వామి, సదయ్య పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

ప్రొఫెసర్ వీ రవీందర్

భూపాలపల్లి రూరల్, మార్చి 1: శాస్త్ర, సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని ప్రొఫెసర్ వీ రవీందర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంపై కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ వి.రవీందర్, జోనల్ కోఆర్డినేటర్ వి.కిషన్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను పరిశీలించి బహుమతులు అందజేశారు. లెక్చరర్స్ రాజేశ్ కుమార్, భూపాల్‌రెడ్డి, ఉదయలక్ష్మి, మమత, మౌనిక, రాజు, ప్రవీణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం

మల్హర్, మార్చి 1: తాడిచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ మాల్కా ప్రకాశ్‌పై అవిశ్వాసం పెట్టేందుకు డైరెక్టర్లు తీర్మానం చేశారు. తీర్మాన కాపీని డీసీవో శైలజకు శుక్రవారం అందజేశారు. పీఏసీఎస్ 13మంది డైరెక్టర్లలో బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు, ముగ్గురు కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు ఉన్నారు. వైస్ చైర్మన్ మాల్కా ప్రకాశ్‌పై అవిశ్వాసం పెట్టేందుకు 8 మంది తీర్మానం చేసి ఆ కాపీని డీసీవోకు అందజేసినట్లు డైరెక్టర్లు బొమ్మ రమేశ్, మాచర్ల సురేశ్, సుంకు రాములు తెలిపారు.

వెంకటాపూర్ : మందులు అందిస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

'పల్స్ పోలియో'కు ఏర్పాట్లు పూర్తి

ములుగు రూరల్/వెంకటాపూర్, మార్చి 1: ఈ నెల 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య తెలిపారు. 15 వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఐదేండ్లలోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 22,891 మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నారని, వీరందరికీ 312 కేంద్రాల ద్వారా పోలియో చుక్కలను వేయనున్నట్లు తెలిపారు. వెంకటాపూర్ మండలం రోలు బండ గొత్తికోయగూడెంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డీఎంహెచ్ఓ అప్పయ్యతో పాటు మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ సిబ్బంది గూడెంలో ఉన్న 90మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. సీహెచ్ఓ సదానందం, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి ఉన్నారు.

ఉత్పత్తి పెంచేలా అవగాహన కల్పించాలి

ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

భూపాలపల్లి రూరల్, మార్చి 1: గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తి పెంచేలా కార్మికులకు అవగాహన కల్పించాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సూచించారు. శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఉత్పత్తి, ఉత్పాదకతపై నెలవారీ సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 4.43 లక్షల టన్నులు పెట్టుకోగా 4.09 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. మార్చిలో ఉత్పత్తి లక్ష్యం 4.84 లక్షల టన్నులు పెట్టుకున్నామని పేర్కొన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ఏజీఎం ఎస్ జ్యోతి, అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ జే సురేఖ, డీవైపీఎం బీ శ్యాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కంకర పోసి వదిలేశారు..

పెద్దంపల్లిలో రోడ్డు నిర్మాణ పనులు జాప్యం ■ ఇబ్బంది పడుతున్న ప్రజలు

రోడ్డుపై పోసి వదిలేసిన కంకర

టేకుమట్ల, మార్చి 1: మండలంలోని పెద్దంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు జాప్యమవుతున్నాయి. రూ. 10 లక్షలు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ 20 రోజుల క్రితం కంకర పోసి వదిలేశాడు. పనులు పూర్తి చేయకపోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తోంది. పలువురు స్కిడ్ అయి పడుతున్నారు. పీఆర్ ఏఈ రాజయ్యను వివరణ కోరగా, మిల్లర్ దొరకడం లేదని కాంట్రాక్టర్ చెబుతున్నాడని, రెండు రోజుల్లో రోడ్డు పోయిస్తామని తెలిపారు.

చిట్యాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఇంగ్లిష్ పరీక్షకు 90 మంది గైర్హాజరు

భూపాలపల్లి రూరల్, మార్చి 1: ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఇంగ్లిష్ పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్ జిల్లా నోడల్ అధికారి కే దేవరాజం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,807 మంది విద్యార్థులకు 1,717 మంది పరీక్ష రాయగా, 90 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. చిట్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.

ఓటు వేయడానికి క్యూలో నిలుచున్న విద్యార్థినులు

కాటారం పాఠశాలలో మాక్ పోలింగ్

కాటారం, మార్చి 1: మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం ఉమారాణి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులే అభ్యర్థులు, పోలింగ్ కేంద్రానికి ఓటర్లుగా వ్యవహరించారు. ఎంతోవో వేవానాయక్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దీని వల్ల విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులు షకీల్ అహ్మద్, పద్మజ, రజిత, సుజాత, కవిత, సుధాకర్, పరంసింగ్, దివాక్, సద్గుణ, సాగర్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

ప్రహ్లాద్ రాథోడ్ మహదేవపూర్

ఖాజామొహియుద్దీన్ చిట్యాల

మహదేవపూర్/ చిట్యాల/ వెంకటాపురం (నూగూరు)/వెంకటాపూర్, మార్చి 1 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చిన తహసీల్దార్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మహదేవపూర్ తహసీల్దార్‌గా లక్ష్మీరాజయ్య బదిలీ కాగా, కుమ్రంభీం జిల్లా తిర్యాణి తహసీల్దార్‌గా ఉన్న ప్రహ్లాద్ రాథోడ్ ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించడంతో డీటీ కృష్ణ, ఉద్యోగులు, సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. చిట్యాలలో తహసీల్దార్ ప్రహ్లాద్ బదిలీపై మహదేవపూర్‌కు వెళ్లగా ఏటూరునాగారం నుంచి ఎండీ ఖాజా మొహియుద్దీన్ ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ శివ తేజ, ఏఎస్‌వో సాయికిరణ్, సీనియర్ అసిస్టెంట్ సాయి జయంత్, అసిస్టెంట్లు శశి, ప్రేమ్, దేవేందర్ బొకే అందించి స్వాగతించారు. వెంకటాపురం (నూగూరు) తహసీల్దార్‌గా పనిచేసిన సదానందం వెంకటాపూర్‌కు బదిలీ కాగా బాధ్యతలు చేపట్టారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న వీరభద్రప్రసాద్ వెంకటాపురం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. వెంకటాపూర్ డీటీ కిశోర్, సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి, సర్వేయర్ సుచిత్ర, ఎంపీఎస్‌వో నాగరాజు స్వాగతం పలికారు.

బాధిత కుటుంబానికి ఎల్ వోసీ అందజేత

కాటారం, మార్చి 1: మండలంలోని శంకరంపల్లికి చెందిన ఊరకొండ ప్రశాంత్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో వారికి రూ.2.10లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. శుక్రవారం ఎల్ఓసీని హైదరాబాద్‌లో బాధిత కుటుంబానికి అందించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

మంగపేట, మార్చి 1: స్వయం సహాయక మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి చెందడానికి రుణాలు ఇస్తున్నట్లు సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ గోవింద చౌహాన్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సతీశ్ తెలిపారు. మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం లక్పతి దీదీ పథకంపై వీఏఏ, సీఆర్‌పీలకు శిక్షణలో వారు మాట్లాడారు. పేద మహిళల ఆర్థిక అభివృద్ధే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్